క్లుప్తంగా

పీజీ రెండో సెమిస్టర్ అకడమిక్ క్యాలెండర్ విడుదల

నల్లగొండ టూటౌన్: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పీజీ రెండో సెమిస్టర్ అకడమిక్ క్యాలెండర్‌ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి గురువారం విడుదల చేశారు. మార్చి 13వ తేదీ నుంచి తరగతులను ప్రారంభించి ఆగస్టు 6వ తేదీ వరకు నిర్వహించి, పరీక్షలు కూడా పూర్తిచేస్తామని పేర్కొన్నారు.

'చకిలం' కు నివాళి

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ చకిలం శ్రీనివాసరావు 102వ జయంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని ఆయన నివాసంలో చకిలం చిత్రపటానికి ఆయన కుమారుడు చకిలం అనిల్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీగా, ఎమ్మెల్యేగా చకిలం శ్రీనివాసరావు ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో రాపోలు దత్త గణేశ్, పంకజ్‌యాదవ్, రాజేందర్‌రావు, నరేందర్‌రావు, రాజు, మాజీ వైస్ ఎంపీపీ పద్మ, రామకృష్ణ, సయ్యద్ పర్వేద్, ఎం.నరేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్ రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తిలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి సరఫరా అయ్యే పోషకాహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం కేంద్రంలోని ప్రీస్కూల్ నిర్వహణ తీరును పరిశీలించిన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ లావణ్యకుమారి, ఏసీడీపీఓ వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, గీతా, ఆయాలు మమత, సత్యవాణి పాల్గొన్నారు.

మెటీరియల్ పంపిణీ

చిట్యాల: పట్టణంలో భవిత విద్యా వనరుల కేంద్రానికి రూ.50 వేల విలువ గల టీఎల్‌ఎం మెటీరియల్‌ను ఐకేకేఏ ఫౌండేషన్ హైదరాబాద్ వారు గురువారం అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ పానుగోతు సైదానాయక్, జెడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం చిలుకరాజు శ్రీనివాస్, భవిత కేంద్రం టీఆర్‌పీ ఆవుల గీత, ఐకేకేఏ ఫౌండేషన్ సభ్యులు అఖిల్ రెడ్డి, భరత్, చంద్రాగౌడ్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అంబటి సత్తయ్య పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలోని శివాలయంలో ఈ నెల 26న ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ పాలకవర్గం పిలుపునిచ్చింది. గురువారం ఆలయ ఆవరణలో ఉత్సవాలకు సంబంధించి 29వ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను పాలకవర్గ అధ్యక్షుడు మాదగాని సత్తయ్యగౌడ్, పాలకవర్గ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాడా వెంకటరమణశర్మ, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, గంజి కృష్ణయ్య, బొల్లేపల్లి వెంకటేశం, ఆంజనేయులు, కర్నాటి సుధాకర్, సత్తిరెడ్డి, బావండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి

నల్లగొండ టౌన్ : గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, మాజీ కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గొల్లగూడలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సే నో టూ డ్రగ్స్ అనే నినాదంతో ముద్రించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం యువతను చైతన్యం చేయడానికి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్‌ను సమాజం నుంచి తరిమికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో నాంపల్లి చంద్రమౌళి, కండె యాదగిరి, షరీఫ్, రవి, ప్రణీత్, శివ, సుకుమార్, కార్తీక్, మహేష్, లింగస్వామి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నకిరేకల్ : పట్టణ శివారులోని బాబసాహెబ్ గూడెంలో శ్రీముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కొండ నాగయ్యగౌడ్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ కొండ శ్రీనుగౌడ్ సహకారంతో రూ.35 వేల విరాళాన్ని కల్లు గీత సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో భూపతి వెంకటనారాయణగౌడ్, సల్లోజు శ్రీనివాస్, భూపతి శ్రీనివాస్, వరికుప్పల రాములు, మట్టిపల్లి కృష్ణయ్య, వరికుప్పల నర్సింహ, చౌగోని వీరస్వామి, కదారి యాదయ్య, తాడూరు శేఖర్, గంధం గిరి తదితరులు ఉన్నారు.

కేసు నమోదు

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి గ్రామంలో గత నెల 29న క్రికెట్ టోర్నమెంట్ కోసం దేవాదాయశాఖ భూమిలో హరితహారంలో భాగంగా నాటిన చెట్లను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. వట్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

మర్రిగూడ : మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని నల్లగొండ బ్రేక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలో వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 8 వాహనాలను సీజ్ చేశారు.

రోడ్డుపైనే కాల్వ నీటి ప్రవాహం

- జొన్నగడ్డలగూడెం-బండ్లవారిగూడెం మధ్య నిత్యం పారుతున్న నీరు
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- వంతెన ఏర్పాటు చేయాలని వేడుకోలు


జొన్నగడ్డలగూడెం సమీపంలో రోడ్డుపై ప్రవహిస్తున్న కాల్వ నీరు

తిప్పర్తి : రోడ్డుపై ప్రవహిస్తున్న కాలువ నీటితో ప్రయాణికులు ప్రమాదాలబారిన పడుతున్నారు. నీరు నిత్యం పారడంతో సీసీ రోడ్డుపై నాచుపట్టి ప్రయాణికులు జారిపడుతున్నారు. తిప్పర్తి మండలంలోని జొన్నగడ్డలగూడెం-బండ్లవారిగూడెం గ్రామాల మధ్య ఏఎమ్మార్పీ డీ-37 కాలువ సబ్ కెనాల్ ఉంది. ఈ కెనాల్ ద్వారా నీరు రెండు గ్రామాల మధ్యలోని సీసీరోడ్డుపై నుంచి జొన్నగడ్డలగూడెం గ్రామంలో గల ఏపూరి చెరువులోకి ప్రవహిస్తుంది. రోడ్డుపై ప్రతిరోజూ నీరు పారడంతో నాచు పేరుకుపోయింది. దీంతో వాహనదారులు, కాలినడక ఆ రోడ్డుపై వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జారి కిందపడి గాయాలపాలవుతున్నారు. ఈ మార్గం ద్వారా రాజుపేట, యర్రగంట్లగూడెం, జొన్నగడ్డలగూడెం, బండ్లవారిగూడెం గ్రామాల ప్రజలు నిత్యం రాయినిగూడెం మీదుగా తిప్పర్తి మండల కేంద్రానికి, నల్లగొండకు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుపై నాచు పేరుకుపోవడంతో జొన్నగడ్డలగూడెం-బండ్లవారిగూడెం గ్రామాల మధ్య భయంభయంగా రోడ్డు దాటుతున్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మార్గంలో వెళ్లలేక ఇబ్బందులు పడతున్నారు.

వంతెన నిర్మించాలని..

జొన్నగడ్డలగూడెం-బండ్లవారిగూడెం మధ్య వంతెన ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డుపై వర్షాకాలంలో మోకాలి లోతు నీరు నిత్యం ప్రవహిస్తుందని, కల్వర్టు నిర్మించినట్లయితే ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పుతాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పాలకులు స్పందించి ఈ ఎండాకాలంలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

రోడ్డు దాటుతూ కింద పడిపోయా



జొన్నగడ్డలగూడెం-బండ్లవారిగూడెం మధ్యలో రోడ్డుపై నుంచి నీరు నిత్యం ప్రవహిస్తుంది. ఇక్కడ రోడ్డు దాటలేకపోతున్నాం. ఇటీవలే రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం జారి కింద పడిపోయింది. దాంతో నా కాలు విరిగి నడవలేకపోతున్నా. రోడ్డుపై వంతెన నిర్మించి ప్రజలు ప్రమాదాలబారిన పడకుండా చూడాలి.

– పత్తేపురం యాదయ్య, జొన్నగడ్డలగూడెం

వంతెన నిర్మించాలి



బండ్లవారిగూడెం-జొన్నగడ్డలగూడెం గ్రామాల మధ్య రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. నీటి ప్రవాహం నిరంతరం కొనసాగడంతో పాకూరు పేరుకుపోయి వాహనాలు జారి పడుతున్నాయి. కాలినడక వెళ్లాలంటే భయంగా ఉంది. ప్రభుత్వం స్పందించి ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలి.

– నర్సింగ్ శ్రీకాంత్, జొన్నగడ్డలగూడెం

గ్రంథాలయ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపండి

- అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ: అసంపూర్తిగా ఉన్న చందంపేట గ్రంథాలయ భవనాన్ని పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల మంజూరుకు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సంచాలకులకు ప్రతిపాదనలు పంపించాలని అదనపు కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రత్యేక అధికారి జె. శ్రీనివాస్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధ్యక్షతన ఆయన చాంబర్‌లో నల్లగొండ జిల్లా గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2024-25 సంవత్సరంలో గ్రంథాలయ సంస్థ ద్వారా చేసిన ఖర్చు, రాబడులు, లైబ్రరీ సెస్, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్తా పత్రికలకు సంబంధించి రిజిస్టర్, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఆడిటింగ్ చేయించాలని సూచించారు. జిల్లా లైబ్రరీలో వాచ్‌మెన్ నియామకానికి సంచాలకుల అనుమతి కోసం సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమణి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, వయోజన విద్యాశాఖ పీఓ మమత పాల్గొన్నారు.

భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న ఎఫ్‌సీఐ ఉద్యోగులు

నల్లగొండ : పరిసరాల స్వచ్ఛతపై అవగాహన కల్పించే ప్రయత్నంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని భారత ఆహార సంస్థ జిల్లా సీనియర్ మేనేజర్ కేఎన్‌కే ప్రసాద్ అన్నారు. ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా స్వచ్ఛత గణనీయంగా మెరుగుపడిందని అన్నారు. అనంతరం ఉద్యోగులు సంస్థ గోదాము నుంచి కలెక్టరేట్ వరకు గురువారం సామూహిక ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిల్లా శ్రీనివాసరావు, సతీశ్, పవన్, కుసుమ, కాసిరెడ్డి, సుకుమార్, ఆదిమల్ల శంకర్, రాము, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య ఉప కేంద్రం ఎదుట రైతుల నిరసన


పెద్దకాపర్తిలో పశు ఆరోగ్య ఉప కేంద్రం ఎదుట నిరసన వ్యక్తంచేస్తున్న పాడి రైతులు

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పలువురు రైతులు తమ పశువులకు వైద్యం చేయించేందుకు గురువారం పశు ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చారు. అయితే పశు ఆరోగ్య ఉప కేంద్రం తాళం వేసి మూసి ఉంది. లైవ్ స్టాక్ వెటర్నరీ అసిస్టెంట్‌ను ఫోన్‌లో సంప్రదిస్తే తాను ఇతర విధుల్లో ఉన్నానని, గోపాల మిత్రను పిలిపించుని పశువులకు వైద్యం చేయాలని పాడి రైతులకు సూచించారు. దీంతో పలువురు పాడి రైతులు పశు ఆరోగ్య ఉపకేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పశు వైద్య కేంద్రంలో తమ ప శువులకు తగిన సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పశు వైద్యుల వద్దకు వెళ్తే తమ పశువులకు సరైన వైద్యం అందడం లేదని తెలిపారు. విధులు సక్రమంగా నిర్వహించని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై వివరణ కోరేందుకు చిట్యాల మండల పశువైద్యాధికారి అభినవ్‌ను సెల్‌ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నిస్తే అందుబాటులోకి రాలేదు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు: మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద బోయపర్తి లచ్చయ్య కుమార్తె వివాహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టి కోటి శేఖర్ గురువారం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య, జాల జంగయ్య, బోయపర్తి గణేశ్, ఓగ్గు సైదులు, సంజీవ, రామలింగయ్య, గిరి, సాయికుమార్, శంకర్ పాల్గొన్నారు.

ప్రజల కష్టాలపై విద్యార్థులు అధ్యయనం చేయాలి


మాట్లాడుతున్న బెల్లి యాదయ్య

నకిరేకల్ : పీడిత ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు, అన్యాయాలు, అసమానతలపై విద్యార్థులు లోతుగా అధ్యయనం చేయాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య అన్నారు. స్థానిక కళాశాలలో గురువారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అనాదిగా మన దేశంలో అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న పేదరికం, వలసలు, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వివక్ష వంటి సమస్యలు ప్రజా చైతన్యంతోనే రూపుమాపగలమన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ ప్రోగాం అధికారిణి హరిత, అధ్యాపకులు శ్రీనివాసచారి, శంకర్, సతీష్, శివ శంకర్, శ్రీను, ఉపేందర్, నర్సింహాచారి, సిబ్బంది వెంకట్, సయ్యద్, సుదర్శన్, కార్తీక్ పాల్గొన్నారు.

టై బెల్టులు అందజేత

శాలిగౌరారం: విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా టై, బెల్ట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ మోజులో పడవద్దని సూచించారు. అనంతరం ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన నలుగురు విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు అందజేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


టై బెల్ట్‌లు అందజేస్తున్న పల్‌రెడ్డి రాంరెడ్డి

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం


కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ మోహన్‌రెడ్డి

నకిరేకల్ : మహిళలకు ఉపాధి కల్పన కోసం మండలంలోని తాటికల్ శివారులో గల లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గురువారం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యానాల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలపాటు కొనసాగనున్న శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, గోలి అమరేందర్‌రెడ్డి సహకారంతో కుట్టు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో ట్రస్ చైర్మన్ ఎస్.రాంమోహన్‌రావు, కార్యదర్శి యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, కోశాధికారి కందాల లక్ష్మీనారాయణరెడ్డి, ప్రతినిధులు కందాల పాపిరెడ్డి, బాజాల రాంరెడ్డి, పోతుల రాములు, బొల్లం కృష్ణమూర్తి, సూర్యకుమార్, ప్రకాష్‌రావు, సూర్యచంద్రరావు, శంభులింగారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ కార్యాలయం ఎదుట ఉద్యోగుల ధర్నా


ధర్నా చేస్తున్న ఉద్యోగులు

రామగిరి(నల్లగొండ): ఇన్సూరెన్స్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా గురువారం మధ్యాహ్నం భోజన విరామంలో పట్టణంలోని ఎల్‌ఐసీ బ్రాంచ్-2 ఎదుట ఇన్సూరెన్స్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులు ఆపాలని, 1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, వేముల శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కర్ణాకర్‌రావు, రమేష్, ట్రెజర్ సత్యనారాయణ, ఈసీ మెంబర్స్ యాదగిరి రామయ్య, శ్రీకాంత్, నరసింహ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

నియామకాలు చేపట్టాలని ..

ఎల్‌ఐసీలో క్లాస్ 3,4 కేడర్లలో నియామకాలు జరపాలని ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి.నవీన్‌దాస్ కె. వెంకన్న డిమాండ్ చేశారు. నల్లగొండ ఎల్‌ఐసీ 1 కార్యాలయం ఎదుట భోజన విరామంలో గురువారం యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కృష్ణయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, జె.గంగయ్య, యాదగిరి, మల్లేశం, సత్యనారాయణ, వి.వెంకటేశం, విమల్‌హృదయ్, సుధాకర్, వెంకటయ్య, రవీందర్, సందీప్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో గాయపడిన జింక


గాయపడిన జింక వద్ద గ్రామస్తులు

మర్రిగూడ : వీధి కుక్కల దాడిలో జింక గాయపడిన సంఘటన మర్రిగూడ మండలంలోని దామెరబీమనపల్లి గ్రామ శివారులో గల ఓ రైతు వ్యవసాయ భూమిలో గురువారం చోటుచేసుకుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 9గంటల సమయంలో వీధి కుక్కలు జింకను వేటాడుతుండగా రైతు గమనించి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణుకు సమాచారం అందించాడు. ఆయన అక్కడికి చేరుకునేసరికి కుక్కల దాడిలో జింక గాయాలపాలైంది. పశువైద్యాధికారి సందీప్‌కు సమాచారం అందించగా.. ఆయన అక్కడికి చేరుకుని జింకకు వైద్యం అందించారు. అనంతరం అటవీశాఖ సిబ్బందికి అప్పగించి మెరుగైన వైద్యం కోసం మండల పశు వైద్యశాలకు తరలించారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం


ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా ప్రతిభా పురస్కార పత్రం అందుకుంటున్న కృష్ణుడు

నకిరేకల్ : విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన నకిరేకల్‌లోని ఏవీఎం హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి జటావత్ కృష్ణుడు స్కూల్ యాజమాన్యంతో గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థిని అభినందించారు. విద్యార్థి హ్యాండ్ బాల్ పోటీల్లో మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఆటల్లో తీర్చి దిద్దుతున్న పీడీ నిమ్మల శంకర్‌గౌడ్‌ను అభినందించారు. అనంతరం విద్యార్థి కృష్ణుడికి ఎమ్మెల్యే వీరేశం ప్రతిభా పురస్కార పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మేకల నాగయ్య, ఏవీఎం పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్న శ్రీకాంత్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, శ్యాం, సురేష్, రవి పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం


మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

చండూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం గట్టుప్పల్ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వకపోవడంతో పాటు రైల్వే నూతన లైన్ ఏర్పాటులో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. తెలంగాణపై బీజేపీ సవితి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామీణ స్థాయిలో సీపీఐ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ధనంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.రామలింగయ్య, టి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, సహాయ కార్యదర్శి రాపోలు సత్తయ్య, ముత్యాలు యాదయ్య, ధర్మయ్య లక్ష్మయ్య వెంకన్న పాల్గొన్నారు.

ఎంజీయూకి రూ.1000 కోట్లు కేటాయించాలి


అభివాదం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నల్లగొండ టౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో మహాత్మాగాంధీ యూనివర్సిటీకి రూ.1000 కోట్లు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి నగర్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తామని తీర్మానం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఉన్నత విద్యను నిర్వీర్యం చేసిందన్నారు. యూనివర్సిటీలకు అవసరమైన నిధులు కేటాయించి బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ మాట్లాడుతూ.. జిల్లాలో విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మారుపాక కిరణ్, ఎంఏ సైఫ్, కుర్రా సైదానాయక్, బుడిగ వెంకటేశ్, కోరె రమేష్, రవీందర్, సిరి, స్పందన, జగన్, జగదీష్, నవదీప్, సాయి, వీరన్న, సంపత్, యశస్విని, రాములు, రాకేష్, రిత్విక్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ప్రారంభం


బాబాసాహెబ్ గూడెంలో నిర్మించిన ముత్యాలమ్మ తల్లి ఆలయం


హోమంలో పాల్గొన్న భక్తులు

నకిరేకల్ : పట్టణ పరిధిలోని 7వ వార్డు బాబాసాహెబ్‌గూడెంలో స్థానిక ప్రజలు, దాతల సహకారంతో గ్రామ హిందూ భక్త బృందం ఆధ్వర్యంలో రూ.15 లక్షల వ్యయంతో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో అమ్మవారు, పోతురాజు విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన, బోనాల వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 23 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. గురువారం అగ్ని ప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించారు. గ్రామస్తులంతా తమ ఇళ్ల నుంచి బిందెల్లో నీళ్లు తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం చేశారు. శుక్రవారం యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన, కళాన్యాసం, ప్రాణప్రతిష్ఠ, 23న ఆదివారం ముత్యాలమ్మ తల్లికి బోనాల సమర్పణతో ఉత్సవాలు ముగియనున్నాయి.

సైకిల్‌ను ఢీకొట్టిన బైక్.. ఒకరు మృతి

నకిరేకల్ : సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని బైక్ ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన నకిరేకల్ మండలం మంగళపల్లి శివారులో గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన కట్ట లింగయ్య(59) పని మీద నకిరేకల్‌కు సైకిల్‌పై వెళ్లాడు. పని ముగించుకుని గురువారం రాత్రి స్వగ్రామం మంగళపల్లికి వెళ్తున్నాడు. ఇదే సమయంలో ఏపీలోని నర్సరావుపేటకు చెందిన నవీన్(35) అనే యువకుడు హైదరాబాద్ నుంచి గుంటూరు వైపు నకిరేకల్ మీదుగా బైక్‌పై వెళ్తున్నాడు. మార్గమధ్యలో తిప్పర్తి రహదారిపై సైకిల్‌పై వెళ్తున్న కట్ట లింగయ్యను వెనుక నుంచి నవీన్ బైక్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సైకిల్‌పై నుంచి కిందపడిన లింగయ్యకు బలమైన గాయాలయ్యాయి. అతడిని వెంటనే నకిరేకల్ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. నవీన్‌కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. నవీన్ పరిస్థితి కూడా విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ రాజశేఖర్ తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌పై నిరసన

చండూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ విమర్శించారు. గురువారం చండూరు మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మొగుధాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, గండూరు వెంకన్న, చిన రాజు, కృష్ణయ్య, రమేష్, వెంకన్న, ఎల్లమ్మ, బక్కమ్మ, చంద్రమ్మ, అలివేలు, కలమ్మ, రేణుక, ముత్తమ్మ, కొత్తపల్లి నరసింహ, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా మల్లేష్



నకిరేకల్ : జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, పరిశోధకుడు డాక్టర్ మోదాల మల్లేష్ ఎంపికయ్యారు. పత్తి పంటలపై, కీటకాల వైవిధ్యంపై చేసిన పరిశోధనకుగాను గతంలో వరంగల్ కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి మోదాల మల్లేష్ పీహెచ్‌డీ పట్టా పొందారు. మొక్కజొన్న, మినప పంటలలోని కీటకాలపై కూడా విస్తతంగా పరిశోధనలు చేశారు. ప్రస్తుతం మల్లేష్ నల్లగొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (అటానమస్) జంతు శాస్త్రం అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శులను ఆదుకోండి


కనగల్‌లో ఎంపీడీఓకు వినతి పత్రం సమర్పిస్తున్న కార్యదర్శులు

నల్లగొండ : గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కాలంలో అప్పులు తెచ్చి పనులు చేయించామని, తమకు బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని పంచాయతీ కార్యదర్శులు వేడుకుంటున్నారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం పిలుపు మేరకు గురువారం జిల్లాలోని అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎంపీడీఓలకు వినతిపత్రాలు అందజేశారు. వివిధ పనులకు రూ.లక్షల్లో అప్పులు చేయాల్సి వచ్చిందని వాపోయారు. తాము పడుతున్న ఆర్థిక ఇబ్బందులను తీర్చాలని కోరారు. సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం ఎలాంటి కార్యాచరణకైనా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నామని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శుల ఖాసీం, జి.సతీష్ తెలిపారు.

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర శాసన మండలి, శాసనసభ, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, పబ్లిక్ గార్డెన్స్‌ను సందర్శించారు. శాసనమండలి, శాసన సభ కార్యదర్శులను కలిసి సభల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎం గోగికార్ మాధవి. ఉపాధ్యాయులు పద్మజ, శ్రీనివాసులు, సైదులు, శంకరయ్య, సాదిక్, ఇందిర, కవిత, శైలజ, మంజుల, ప్రసన్న, సౌమ్య పాల్గొన్నారు.